www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 63 | హైదరాబాద్ | బుధవారం | 21-05-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఆ నోటీసుల్లో ఏముందో తెలియదు

**హైదరాబాద్ మే 20(సిద్దిపేట పవర్) :**



కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చినట్లు తెలిసిందని.. నోటీసుల్లో ఏముందో తెలియదని.. తెలిసిన తర్వాత స్పందిస్తానని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలోనే గొప్పగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో నిర్మించుకున్నామని, కానీ.. సీఎం రేవంత్‌రెడ్డికి ఎందుకు కనిపించడం లేదో తెలియడం లేదని అన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులను అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎందుకు తీసుకెళ్లడం లేదో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజాస్వామిక చరిత్రను, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్రను మిస్ వరల్డ్ పోటీదారులకు వివరించాలని అన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన తప్పిదాన్ని సరిచేసుకోవాలని.. జూన్ 2వ తేదీన మిస్ వరల్డ్ విజేతలు, పోటీదారులను గవర్నర్ వద్దకు తీసుకువెళ్లే ముందు సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం అమరజ్యోతిని చూపించాలని డిమాండ్ చేశారు.

## అనుకున్నదొక్కటి.. అయినదొక్కటి..

అందాల పోటీలకు ముందుకురాని స్పాన్సర్లు

ప్రభుత్వం మీదనే నిర్వహణ భారం

సర్కారు చెప్తున్నది 27 కోట్లే

ఎంతవుతున్నదో అంతుపట్టని వైనం




## బీఆర్ఎస్ జీవోను కాపీ కొట్టిన కాంగ్రెస్

జీవోను కాపీ కొట్టి, మోసం చేసినట్లు హరీష్ ఆరోపణ

గ్రామీణ మహిళల జీవనాధారం పై దెబ్బ

జనవరి 2024 నుంచి పెరిగిన జీతాలను పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్



**హైదరాబాద్, మే 20(సిద్దిపేట పవర్):**

మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదు.. వారికి నిజమైన గౌరవం కావాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మినీ అంగన్వాడీల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారని, వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. మినీ అంగన్వాడీల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసిందన్నారు. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను

...మిగతా 2లో




## రూపురేఖలు మారడం ఖాయం..

సీఎం రేవంత్ పర్యటనలపై

మంత్రి దామోదర కీలక వ్యాఖ్యలు

## మావోయిస్టులు మీదున్న కోపం ఉగ్రవాదుల మీద లేదేంటి?




## మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

కేసీఆర్‌తో హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా నోటీసులు ఇచ్చిన జస్టిస్ ఘోష్ కమిషన్

15 రోజుల్లో విచారణకు హాజరుకావాలని ఆదేశం..

**హైదరాబాద్, మే 20(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం కమిషన్ విచారణ పొలిటికల్ మంటలు పుట్టిస్తోంది. విచారణలో భాగంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, మాజీమంత్రి, ఎంపీ ఈటల రాజేందర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. ఇప్పటికే విమర్శలు, ప్రతి విమర్శలతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొలిటికల్ డ్రామా నడుస్తున్న వేళ తాజాగా కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో ఒక్కసారిగా తెలంగాణ రాజకీయం వేడెక్కింది. నోటీసులు అందుకున్న నేతలు బీఆర్ఎస్, బీజేపీకి చెందినవారు కావడంతో ఈ పొలిటికల్ ఫైట్ మరింత ఇంట్రెస్టింగ్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే కేసీఆర్ విచారణకు హాజరవుతారా? లేదా? అన్న అంశం ఉత్కంఠగా మారింది.

**ఆరోపణలకు చెక్ పెడతారా?..**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ (KCR) హాజరు సస్పెన్స్‌గా మారింది. 15 రోజుల్లో విచారణకు రావాలని కమిషన్ ఆదేశించిన నేపథ్యంలో గులాబీ బాస్ వ్యక్తిగతంగా హాజరవుతారా? లేదా అనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇప్పటికే కమిషన్ పలువురు అధికారులు, మాజీ అధికారులు, నిపుణులను

...మిగతా 2లో



## సర్కార్ దవాఖానలో న్యాయమూర్తి ప్రసవం..

సర్కార్ దవాఖానలపై ప్రజల నమ్మకాన్ని పెంచిన మహిళా జడ్జి

వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చిన జ్యోతిర్మయి

జడ్జీకి అభినందనలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ







## ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్..

నోటీసులపై స్పందించిన కవిత..!

## జిల్లా కోర్టులో ఉద్యోగం కావాలా..? మోహన్ బ్రోకర్ వద్ద నకిలీ ఆఫర్ లెటర్ రెడీ..!

9 లక్షలు తీసుకుని నకిలీ నియామక పత్రం

కోర్టు ఉద్యోగం పేరుతో మోహన్ మోసం

బాధితురాలు తేజావత్ పిరూ పోలీసులకు ఫిర్యాదు

02




## కాంగ్రెస్‌బీఆర్ఎస్ మధ్య రాజకీయ డీల్..?

బీఆర్ఎస్–కాంగ్రెస్ మధ్య రహస్య డీల్

కాలేశ్వరం, విద్యుత్ స్కామ్‌లపై విచారణ నీరుగార్చే కుట్ర

రైతులకు నష్టం, ప్రభుత్వ వైఫల్యాలపై

కేంద్రానికి పిర్యాదు చేస్తాం: ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్




## విచారణ కమిషన్ శీలాన్ని శంకించవలసిన పనిలేదు..

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో..

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు

విచారణ కమిషన్ శీలాన్ని శంకించవలసిన పనిలేదు..




## భాగ్యనగరంలో పెళ్లి పేరుతో మాయ లేడీలు..

పెళ్లి పేరుతో మోసం..

వృద్ధులను టార్గెట్ చేస్తూ ఇద్దరు మహిళలు మోసాలు.

మహంకాళి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.




## ఏసీ కంప్రెషర్ల పేలుడుతోనే.. గుల్జార్ హౌస్ ప్రమాదం..

నిర్ధారించిన అగ్నిమాపక, విద్యుత్ శాఖ

గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి

భవనంలో మొత్తం 14 ఏసీలు

ఏసీ యూనిట్‌లోని కంప్రెసర్ పేలినట్లు నిర్ధారించిన అధికారులు.




www.siddipetpower.com

WWW.SIDDIPETPOWER.COM

## ఏసీ కంప్రెషర్ల పేలుడుతోనే..
# గుల్జార్ హౌస్ ప్రమాదం..

- నిర్ధారించిన అగ్నిమాపక, విద్యుత్ శాఖ
- గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి.
- భవనంలో మొత్తం 14 ఏసీలు
- ఏసీ యూనిట్‌లోని కంప్రెసర్ పేలినట్లు నిర్ధారించిన అధికారులు.

హైదరాబాద్ మే 20(సిద్దిపేట పవర్):

హైదరాబాద్ లోని గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం అందరినీ కలచివేసింది. ఈ ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఓ భవనంలో సంభవించిన ఈ ప్రమాదం నేపథ్యంలో ప్రభుత్వంతో పాటు అనేక దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయి. ప్రభుత్వం ఇప్పటికే హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేసి విచారణ ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇక ప్రమాదం జరిగిన వెంటనే క్లూస్, ఫోరెన్సిక్ టీంలు ఘటన స్థలానికి చేరుకుని ఇంటి లోపలికి వెళ్లి విచారణ చేపట్టాయి. భవనంలో ప్రమాదానికి గల అసలు కారణాన్ని నిర్ధారించే ప్రయత్నంలో అధికారులు కీలక వివరాలను కనుగొన్నారు.

అధికారుల వివరాల ప్రకారం, గుల్జార్ హౌస్ భవనంలో మొత్తం 14 ఏసీలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో ఏదో ఏసీ యూనిట్‌లోని కంప్రెసర్ ఒక్కసారిగా పేలినట్లు నిర్ధారణకు వచ్చారు. ఈ పేలుడు తీవ్రమైన అగ్ని ప్రమాదానికి దారితీసిందని అధికారులు తెలిపారు. పేలుడు తీవ్రతకు భవనం మొత్తం తునాతునకలైనట్లు వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ టూ అంతస్తులతో నిర్మించిన భవనం మొత్తం ప్రమాదంతో తీవ్రంగా దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. మూడంతస్తుల భవనంలోని వస్తువులు అన్నీ పనికి రాకుండా పోయాయి. గోడలన్నీ పగిలిపోయినట్లుగా, ఫ్లోర్లలో వేడి ప్రభావంతో బీటలు పడినట్లుగా గుర్తించారు. అలాగే టైల్స్, మార్బుల్స్ కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయని నివేదికలు చెబుతున్నాయి.

ఈ ప్రమాదం నేపథ్యంలో భవన నిర్మాణ నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కంప్రెసర్ పేలుడు ఎంత తీవ్రమైనా, భవనం అంతటి స్థాయిలో ధ్వంసం కావడం వెనుక నిర్మాణంలో లోపాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కూడా అధికారులు విచారణ జరుపుతున్నారు. 17 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఇప్పటికే హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి పూర్తి నివేదిక కోరింది.




# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**వంగ రాజేశ్వర్ రెడ్డి**

**సిద్దిపేట పవర్** నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలో జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవం పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి మహిళలు మంగళ హారతులతో, డప్పు సప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని .తల్లి చల్లని దీవెనలతో మీకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని అమ్మవారిని కోరినట్టు తెలిపారు.ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన, కుల పెద్దలకి అభినందనలు తెలియజేశారు దేవతల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పాకాల కల్పన బాబు,మాజీ ఉపసర్పంచ్ పాకాల రవి, పాకాల బాలు, పాకాల రాజేందర్ ,పాకాల కరుణాకర్, పాకాల ఎల్లం, పాకాల భరత్, పాకాల హేమంత్, పాకాల అజయ్ ,పాకాల రాకేష్, పాకాల బాబు ,పాకాల శివ, పాకాల ప్రమోద్, పాకాల శ్రీకాంత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.





**బిడ్డా అమ్మ బాపు బాగున్నారా......**
**మా దీవెనలు నీకు ఎల్లప్పుడూ**
**ఉంటాయి బిడ్డ అని. రాజేశ్వర్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించిన వృద్ధురాలు**



## మెరుగైన సాగు పద్ధతులపై
# రైతులకు అవగాహన సదస్సు






**వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం కావాలి**

**సిద్దిపేట పవర్:** కొమురవెల్లి: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మెరుగైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని కొమురవెల్లి మండలం మర్రిముస్త్యాల గ్రామంలోని రైతువేదికలో ఏరువాక కేంద్రం వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నల వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా . టి. శ్రీజయ, ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నల మాట్లాడుతూ రైతు సోదరులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయనాలను అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం, ఖరీఫ్ లో రైతులు ఉపయోగించే విత్తనాలు కొన్నప్పుడు రసీదును భద్రపరచుకోవడం, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే అవసరమైన పరిజ్ఞానాన్ని, ప్రత్యామ్నాయ పంటల వివరాలను, చెట్ల పెంపకం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సాగు ఖర్చు తగ్గించుకుని వ్యవసాయంలో శాస్త్రీయ మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి అన్నింటిలో ముందంజలో ఉండాలని, రైతులు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు కొనుగోలు చేసినపుడు తప్పకుండా రశీదు తీసుకోవాలని పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపర్చుకోవలని కోరారు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ సమగ్ర వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు, నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, వరి కొయ్యకల్లు కల్చవద్దని, సాగు ఖర్చు తగ్గించకోడానికి సేంద్రియ ఎరువులు వినియోగం పెంచాలని నేల సమతుల్యతను కాపాడాలని, పంట దశాలను బట్టి ఎరువులను 2నుండి 3 దఫాలుగా వేసుకుని దాని వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు .డా. సి. హెచ్. పల్లవి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త, మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి పచిరోట్ట ఎరువులైన జిలుగు, జనుము, పిల్లి పెసరను వేసుకోవాలని తెలిపారు. వచ్చే వానాకాలం సిజన్లో రైతులు వివిధ పంటలలో సాగు చేసే యాజమాన్య పద్దతులు, వరి పంటలలో నేరుగా విత్తనాలు వెదజల్లి అధిక దిగుబడులు పొందేవిదంగా సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. బోగేశ్వర్, హార్టికల్చర్ కె. కౌసల్య, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ పి. భాస్కర్, పంచాయత్ సెక్రటరీ పి. రాజమణి, వ్యవసాయ విస్తరణ భాస్కర్ రెడ్డి, ఎ. రవళి రైతులు పాల్గొన్నారు .



# అర్ధవంతమైన బోధనతో ఆకట్టుకోవాలి

- జగదేవపూర్ మండల విద్యాధికారి ఎం. మాధవరెడ్డి
- ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రారంభమైన 5 రోజుల శిక్షణా

**సిద్దిపేట పవర్ గజ్వెల్ టౌన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చేరే పిల్లల కు అర్థవంతమైన బోధన చేసి ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను సైతం ఆకట్టుకోవాలని జగదేవపూర్ మండల విద్యాధికారి యం.మాధవ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు.

వేసవి సెలవుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యఫ్ యల్ యన్ ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణా కార్యక్రమం

జగదేవపూర్ జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభమైంది.ఈ సందర్బంగా సమావేశాన్ని ఉద్దేశించి యం ఈ వో మాధవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం వృతి నైపుణ్యాన్ని పెంచుకుంటూ విద్యార్థులకు కృత్యాదార పద్ధతిలో బోధన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు.

సమావేశాన్ని ఉద్దేశించి జగదేవపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి .సైదులు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనల్లో మార్పులు చేసుకుంటూ నాణ్యమైన విద్యను అందించడానికి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ సబ్జెక్ట్ ల ఎం ఆర్ పి లు నేతి శంకర్, ఏ.వెంకటేశ్వర్లు భాస్కర్ భగవాన్ రెడ్డి కృష్ణ బి శివప్రసాద్ ఎం .మౌనిక ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు మండల ప్రాథమికస్థాయి ఉపాధ్యాయులు యం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప త్యాగ మూర్తి జూనియర్ లైన్ మెన్ కే.రాజు

**మానవత్వం ఉన్నా మహోన్నతమైన వ్యక్తి**



**సిద్దిపేట పవర్ గజ్వెల్ టౌన్ :** జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన మాస్కురి చంద్రయ్య గత ఐదు నెలల క్రితం కింద పడిపోవడం తో కాలు విరిగిపోవడం జరిగిందనీ కుటుంబ సభ్యులు సోషల్ మీడియా లో పెట్టగానే చంద్రయ్యకు ఆపరేషన్ చేయడానికి అత్యవసర పరిస్థితి లో రక్తం అవసరంగా ఉందని ఆర్ వి యం లో డాక్టర్లు తెలపగ వెంటనే స్పందించి గొప్ప మనస్సు తో మానవత్వం తో వెంటనే స్పందించి ఆర్ వి యం హాస్పిటల్ కు వచ్చి రక్త దానం చేశారు. అతను ఇతరులకు సహాయం చేసే గుణం ఇచ్చినందుకు ఆ భగవంతుడు దీవెనలు ఆశీస్సులు ఉండాలని కోరారు.

# భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

**యూత్ కాంగ్రెస్ పూజల గోపికృష్ణ**

**సిద్దిపేట పవర్** సిద్దిపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 50 సంవత్సరాల బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత పూజల గోపికృష్ణ ఆలయాన్ని సందర్శించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈవోతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు దాసనీను .పన్యాల మనోహర్ రెడ్డి. బుక్క గోపి బుర్ర శ్రీనివాస్. ఉపేరేట్ల సంతోషి.వంగరి బాలరాజు బుర్ర శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర మహేందర్ జనార్ రెడ్డి వంశీ అశోక్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ కు నమ్మి ఓటు వేసి గెలిపిస్తే రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దివాలా తీసిండు.

**మాజీ మంత్రి హరీష్ రావు.**

**సిద్దిపేట పవర్:** మళ్ళీ కెసిఆర్ రావాలి.. తెలంగాణకు పూర్వ వైభవం రావాలని యావత్ తెలంగాణ ప్రజానీకం ఎదురు చూస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.ఏదో మార్పు తెస్తారని అనుకోని కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపిస్తే రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో వెనుకకు నెట్టి దివాలా తీస్తున్నాడని విమర్శించారు..


సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హరీష్ రావుకు దప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హరీష్ రావుకు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు హరీష్ రావు.అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా మంచిగా కాలం కావాలని, మంచి పంటలు పండాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు హరీష్ రావు.మన తెలంగాణకు పూర్వవైభవం రావాలని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని అన్నారు.కెసిఆర్ హాయాంలో రైతుబంధు పైసలు వెంటనే వేసే వాడని ఈ కాంగ్రెస్ పాలనలో అంతా సగం సగం రైతు బంధు పడుతుందని రైతులు ఆవేదనకు గురి కావడం జరుగుతుందని చెప్పారు.ఈ టైంలో రైతులకు అందించాల్సిన పచ్చి రొట్టె ఎరువులు జనుము, జీలుగ విత్తనాలు ఇంత వరకు దిక్కు లేవని, గత బీఆర్ఎస్ కెసిఆర్ పాలనలో రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడమే కాకుండా దుక్కి దున్నే సమయానికి రైతు బంధు వేయడం జరిగిందని పేర్కొన్నారు.కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ వానకాలం రైతుబంధుకు రామ్ రామ్ చెప్పి యాసంగి రైతు బంధు సగం సగం ఇచ్చి చేతులు దులుపుకుంటుందని ఎద్దేవా చేశారు.. తెలంగాణలో పథకాల అమలుకు నిధులు లేవని ఇప్పుడేమో అందాల పోటీలు నిర్వహించడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్టానికి కావాల్సింది అందాల పోటీలు కాదని తెలంగాణ పూర్వ వైభవం కోసం ప్రజలు ఎదురు చూస్తుందని అన్నారు.






WWW.SIDDIPETPOWER.COM

సిద్ధిపేట పవర్
తెలుగు దినపత్రిక
21.05.2025
బుధవారం | హైదరాబాద్



## సీఎం ఆర్ యఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరం

**ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ టౌన్:** సీఎం ఆర్ యఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరం అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. భోగల్ల కనకయ్య హాస్పిటల్ అనారోగ్యం తో హాస్పిటల్ లో చేరగా హాస్పిటల్ అధిక ఖర్చులు నిమిత్తం కొండపోచమ్మ మాజీ చైర్మన్ జంబూల శ్రీ నివాస్ రెడ్డి దృష్టికి తెలపగ సీఎం ఆర్ యఫ్ సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగ ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి సహకారంతో సీఎం ఆర్ యఫ్ చెక్కు మంజూరైయ్యాయి.ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాజీ కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సీఎంర్ఫ్ చెక్ రూపాయలు 30,000/ ను భోగర్ల కనకమ్మ భర్త ఈదులు అందజేయడం జరిగింది. వారితో పాటుగా మాజీ ఎంపీటీసీ కావ్య దర్గయ్య ఎండీ ఆఫ్జల్ ఖాన్ తదితరులు ఉన్నారు.



## గంభీర్ పూర్ లో చౌడాలమ్మ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మురళి యాదవ్

**సిద్ధిపేట పవర్ దుబ్బాక :**

సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలో చౌడాలమ్మ ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవ ఉత్సవానికి ముఖ్య అతిధిగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, మురళి యాదవ్ లు హాజరై ఆలయలో ఒగ్గు కళాకారులతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.అమ్మవారి దీవెనలు మన అందరి పై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు,భక్తులందరు అందరు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు మాదుగుల పర్శరాములు యాదవ్, భాస్కర్ యాదవ్,మాదుగుల చంద్రయ్య యాదవ్,ఆంజనేయులు,రమేష్,, బీజేపీ నాయకులు దూలం వెంకట్ గౌడ్,కిరణ్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, సుభాష్ రెడ్డి, మల్లన్నగారి భిక్షపతి, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చాం

- భూనక్ష , భూహక్కులు మీకు కల్పిస్తున్నాం
- రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్ది పేట బ్యూరో:** భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చాం అని రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామంలో భూ భారతి చట్టం 2025 పై ఆవగాహన సదస్సు ముఖ్య అతిధులుగామంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు గా సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామం.ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి అంటే ఆత్మగౌరవం ఆభూమి సమస్యల్లో ఉంటే పంచాయతీల్లో ఉంటే ఇబ్బందులు ఉంటాయన్నారు గ్రామాల్లో ప్రధాన సమస్య ధరణి లో మా పేరు తప్పుగా పడింది ఆ సమస్య పరిష్కారం చేయాలని మాకు వినతులు వస్తుండేవి అన్నారు. రేవంత్ రెడ్డి గారు పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూ భారతి తీసుకొస్తామని హామీ ఇచ్చాం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చాం అన్నారు . మనకి ఆదార్ కార్డు ఉంది ఇప్పుడు భూ యజమానికి భూధార్ కార్డు వస్తుంది అన్నారు. భూనక్ష భూహక్కులు మీకు కల్పిస్తున్నాం అన్నారు . భూమిపై అందరికీ అవగాహన కలగాలి.. భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం అన్నారు భూ భారతి ద్వారా భూ సమస్యలు పారదర్శకంగా అన్ని గ్రామాలు ,మండలాల్లో అవగాహన సదస్సు లు కల్పిస్తున్నాం అన్నారు. సైదాపూర్ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారం చేసుకొని రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు లేని మండలంగా గుర్తింపు తెచ్చుకుందాం అన్నారు. నిన్న నాగర్ కర్నూల్ జిల్లాలో గిరిజనుల కోసం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించుకున్నాం అన్నారు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేస్తున్నాం అన్నారు . నియోజకవర్గానికి ఒకే ఏడాది లో 3500 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం.. గత 10 సంవత్సరాల్లో కేవలం 230 డబుల్ బెడ్ రూం ఇల్లు మాత్రమే ఇచ్చారుఅర్హత కలిగిన పేదలల్లో పేదలకు ఇందిరమ ఇల్లు ఇస్తున్నాం.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు.. ప్రతి గ్రామంలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. మొదటిదశ లబ్ధిదారుల ఎంపిక చివరుదర్శకు వచ్చింది అన్నారు . చిగురు మామిడి మానకొండూరు కాలువ పనులు ప్రారంభం అవుతాయి అన్నారు నియోజకవర్గసమస్యలు గౌరవముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నారు అన్నారు ఘనపూర్ గ్రామంలో రెవెన్యూ సమస్యలు లేకుండా చేస్తాం అన్నారు . కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ , ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ,హుస్నాబాద్ ,సైదాపూర్, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి రెడ్డి ,దొంత సుధాకర్,నిర్మలా జయరాజ్ , ఆర్డీవో, ఎమ్మార్వో ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# భగవంతుని ప్రేమ అనంతం

- అమ్మవారి దయ అనిర్వచనీయం.. భగవంతుణ్ణి ఆశ్రయిస్తే సకల కష్టాలు తొలగిపోయే మార్గం దొరుకుతుంది
- శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి
- ఘనంగా సిద్దిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవం
- వైభవంగా కళ్యాణోత్సవం..
- పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, మే. 20**

సకల మానవాళిపై భగవంతుని ప్రేమ అనంతమైనదని, అమ్మవారి దయ అనిర్వచనీయమైనదని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అన్నారు. సిద్దిపేట కొత్త వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న ఉత్సవాల్లో స్వామి వారు ప్రత్యక్షంగా పాల్గొని ప్రవచించారు. ఈ సందర్భంగా జరిగిన ఎదురుకోళ్ల ఉత్సవం కళ్యాణ ఉత్సవం, లక్ష్మీనారాయణ పూజ కార్యక్రమాలను చిన్న జీయర్ స్వామి తన ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మలమైన మనసుతో నిశ్చలమైన దీక్షతో భగవంతుని ఆశ్రయిస్తే సకల కష్టాలు దుఃఖాలు తొలగిపోయే మార్గం దొరుకుతుందని జీయర్ స్వామి స్పష్టం చేశారు. మానవాళికి ఎవరు ఏమి అడగకుండానే అనేక సౌకర్యాలు భగవంతుడు కల్పిస్తున్నాడని కానీ మనుషులు మాత్రం అందుకు తగిన కృతజ్ఞతతో వ్యవహరించడం లేదని అన్నారు. భగవంతుడు ఉన్నాడా లేడా అనే మీమాంసలో ఇంకా ప్రజలు ఉన్నారని ఇంత అవివేకం మంచిది కాదని అన్నారు. మనిషి తన దైనందిన జీవితాన్ని సక్రమంగా గడుపుతున్నాడంటే,తన అవసరాలను తీర్చుకుంటున్నాడు అంటే అది భగవంతుడి కృపనే నని ఆయన అన్నారు.భగవంతుని కృప లేకపోతే మానవ సమాజం మనుగడని ప్రశ్నార్థకం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. మానవులు పడుతున్న కష్టాల నుండి, దుఃఖాల నుండి దూరం చేయడం కోసమే అర్చా రూపంలో స్వామివారు వివిధ ప్రాంతాలలో వేంచేసి ఉంటాడని ఆయన అన్నారు. అందులో భాగంగానే సిద్దిపేట నడిబొడ్డులోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆయన 50 ఏళ్ల క్రితం కొలువుదీరాడని ఆయన అన్నారు. పెద్ద జీయర్ స్వామి కరకమలములచే ఈ దేవాలయం ఇక్కడ ప్రతిష్టించబడి ఈ ప్రాంత ప్రజలను సంరక్షిస్తున్నాడని చిన్న జీయర్ స్వామి చెప్పారు. గత యాభై ఏళ్లలో దేవాలయం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.. సిద్దిపేట నుండి ప్రాతినిద్యం వహిస్తున్న హరీష్ రావు దేవాలయాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని చెప్పారు.. సిద్దిపేట ను కూడ అభివృద్ధి చేశాడని అన్నారు. ఇలాంటి నాయకుడు సిద్దిపేట ప్రజలకు భగవంతుడే ఇచ్చాడని చెప్పారు. ముప్పై ఏళ్ల క్రితం ఇక్కడ KCR గారు నిర్వహించిన బ్రహ్మ యజ్ఞం నిర్వహించాడని అందులోను హరీష్ రావు కీలక బాధ్యత నిర్వహించారని అనిర్వహించాడని అన్నారు. ఇప్పుడు కూడ ఈ కార్యక్రమాన్ని గొప్ప గా నిర్వహిస్తున్నాడని ఆయన ఆహ్వానం మేరకు తాను ఇక్కడికి వచ్చి మూడు రోజుల పాటు కార్యక్రమం లో భాగస్వామి అయ్యానని అన్నారు. అనేక పాపాలు చేస్తున్న మనుషులు భగవంతుని దగ్గరికి వెళ్లి తమకు ఇది కావాలి అది కావాలి అని మొరపెట్టుకుంటారని, మొక్కులు మొక్కుకుంటారని ఇవన్నీ భరించలేక భగవంతుడు కినుక వహిస్తే పక్కనున్న అమ్మవారు భక్తుని పక్షాన భగవంతునికి విన్నపం చేసి మనుషులందరినీ తన కన్న కన్న బిడ్డల్లా కాపాడుతుందని ఆయన అన్నారు.అమ్మవారు లేకుండా అయ్యవారు లేదని,అయ్యవారు లేకుండా అమ్మవారు ఉండలేదని ఆయన స్పష్టం చేశారు. భగవంతుని తత్వాన్ని అర్థం చేసుకోలేని మనుషులు తమను తాము కష్టాల్లోకి నెట్టేసుకుంటున్నారని అన్నారు.సనాతన వేద సంస్కృతి చెప్పిన విషయాల్ని అవగతం చేసుకొని వాటిని పాటించాల్సిన బాధ్యత సమాజంలోని అన్నివర్గాల ప్రజలపై ఉందని జీయర్ స్వామి అన్నారు, భగవంతుడు ఏ ఒక్కరి సొత్తు కాదని ఉన్నవారు, లేనివారు అనే తారతమ్యం లేకుండా, కులాల అంతరాలు లేకుండా సకల జనాలకి సంపూర్ణమైన ప్రేమను చూపించడమే భగవంతుని తత్వమని ఆయన అన్నారు. దేవాలయాల్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, వాటి బాగోగుల్ని చూసుకునే బాధ్యత కూడా సమాజంలోని అందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి హరీష్ రావు, సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవెరుగు మంజుల రాజనర్సు,సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు దేవాలయ పాలకవర్గం దేవాలయ కమిటీ చైర్మన్ అమరేష్ విష్ణు, రమేష్ విష్ణు ఈవో విశ్వనాథ శర్మ, భద్రాచల సీతారామచంద్రస్వామి దేవాలయ స్థానాచార్యులు స్థల సాయి స్వామి, దేవాలయ అర్చకులు రుత్వికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయం జరిగిన తీర్థ గోష్టిలో చిన్న జీయర్ స్వామి సుమారు 6000 మందికి తీర్థాన్ని తన స్వహస్తాలతో అందించారు. ఆయన సమక్షంలోనే ఉత్సవాలు ఘనంగా జరిగాయి.



**హరీష్ రావు ఇంట్లో జీయర్ స్వామికి పాదపూజ..**

హరీష్ రావు ఆహ్వానం మేరకు చిన్న జీయర్ స్వామి హరీష్ రావు క్యాంపు కార్యాలయం కు వెళ్లారు.. ఈ సందర్భంగా స్వామి వారికి మాజీ మంత్రి హరీష్ రావు ఆయన సతీమణి శ్రీనితలు పాదపూజ నిర్వహించారు. చిన్న జీయర్ స్వామి హరీష్ రావు దంపతులకు ఆశీర్వచనం అందించారు..

## మంత్రి పొంగులేటి కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట బ్యూరో:** హుస్నాబాద్ నియోజకవర్గం పరిధి లోని కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘన్ పూర్ గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సు లో పాల్గొనడానికి హెలికాప్టర్ ద్వారా హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంలో గల హెలిప్యాడ్ కు చేరుకొని రాష్ట్ర రవాణా & బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రోడ్డు మార్గం ద్వారా ఘన్ పూర్ గ్రామానికి బయలుదేరిన రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంభందాలశాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు. హెలిప్యాడ్ వద్ద పుష్పగుచం అందించి స్వాగతం పలికిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి గారు మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు.







## జూన్ 9 నుంచి 14 వరకు మెగా లోక్ ఆదాలత్

**సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి సాయి రమాదేవి తెలిపారు. మంగళవారం సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ జడ్జిలతో సమావేశం నిర్వహించడం జరిగింది. పరిష్కారం తగిన కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవాలని కాక్షిదారులకు జిల్లా జడ్జి సూచించారు.



## రేణుక ఎల్లమ్మ తల్లి పూజలో...

**మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి...**

మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి

రామాయంపేట పట్టణంలో పిఏసిఎస్ చైర్మన్ బాదే.చంద్రం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా రేణుకా ఎల్లమ్మ తల్లి నిలిచిందన్నారు. అమ్మవారి దయతో పంటలు బాగా పండాలి, అందరూ బాగుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బాల్రెడ్డి, భాస్కర్ రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, మాజీ సర్పంచులు ఉమామహేశ్వర్,రామకృష్ణ, తిరుమల స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మహేష్, నాయకులు నాయిని మహేష్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...



## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

**సిద్దిపేట పవర్ నంగునూరు మే 20:** నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన సముద్రాల కలవ్వ భర్త నర్సయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. గ్రామ నాయకులు మాజీమంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సూచన మేరకు గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకురూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు

